
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 6 డిసెంబర్ 2024 14 పేజీలు




# మత్తుతో.. జీవితాలు చిత్తు..



- అవగాహన కల్పించని అధికారులు
- అడ్డదారులు తొక్కుతున్న యువత
- నిద్రపోతున్న నిఘా, రక్షణ వ్యవస్థ
- ప్రాణాలు పోతున్న పట్టింపు లేదంటూ ప్రజల ఆగ్రహం

2లో

**సూర్య,రాయికల్**

మత్తు మానవ జీవితాన్ని చిత్తు చేస్తున్న.. చివరకు ప్రాణాలు సైతం భక్షిస్తున్న కన్న తల్లిదండ్రులకు పేగు బంధాన్ని దూరం చేస్తూ.. మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించింది. ప్రాణాలను హరించే మహమ్మారి మాదక ద్రవ్యం.

### పేదల సొంతింటి
## కలను నెరవేరుస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ఆవిష్కరించిన సీఎం..
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళు..
- రూ.5 లక్షలను నాలుగు విడతల్లో అందిస్తామని వెల్లడి..
- ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇండ్లు
- నాలుగున్నర లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ఆవిష్కరణ- మోడల్ హౌస్ ల నిర్మాణానికి శ్రీకారం పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్ ను సీఎం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఎస్ శాంత కుమారి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క (మిగతా 2లో)



### నూకపల్లి డబల్ బెడ్ రూమ్ పనులను
## జనవరి లోగా పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి డబుల్ బెడ్రూంలో నిర్మించిన 4560 గృహములలో 32 కోట్లతో జరుగుచున్న మౌలిక వసతుల పనులు జనవరి లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా పనులను ఆయన (మిగతా 2లో)

## యూత్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిది

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

యూత్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముందు ధర్మపురి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులను (మిగతా 2లో)



# మత్తు(డ్రగ్స్)తో.. జీవితాలు చిత్తు.

**సూర్య,రాయికల్**

ఈ అలవాటుకు ఒక్కసారి బానిసైతే అది చంపే దాకా వదిలి పెట్టదు. అంతేకాదు ఈ అలవాటుకు బానిసైన వ్యక్తుల వల్ల సమాజానికీ ప్రమాదమే, కుటుంబ సభ్యులకు నరకం కనబడుతుంది.జీవితంలో ఇంతటి విలయాన్ని సృష్టించే మాదక ద్రవ్యాలకు తేలికగా యువత ఆకర్షితులవుతున్నారు.కళాశాల విద్యార్థుల్లో డ్రగ్స్ తీసుకోవడం ఓ ఫ్యాషన్ గా మారిపోయింది.ఇలా ఈ మత్తుమందు వినియోగం ఆసియా దేశాల్లోనే అధికంగా ఉన్నట్లు ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది.మన దేశంలో సుమారు 10 లక్షలమంది యువత నల్లమందుకు బానిసైనట్లు తన నివేదికలో తెలిపింది.అయితే ఈ సంఖ్య 15 లక్షలు దాకా ఉంటుందని అనధికార సమాచారం.ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే,మత్తుమందుకు బానిసవుతున్నవారిలో అధికులు ధనవంతుల కుటుంబాలకు చెందినవారు,నిరు పేదలు కావడం.తల్లిదండ్రుల నిరాదరణ,ఒంటరితనం,చదువు,ఒత్తిడి.ఇత్యాది కారణాల వల్ల యువత మత్తుమందుకు అలవాటు పడుతున్నట్లు తేలింది.ఈ అలవాటు క్రమేణా మధ్యతరగతి కుటుంబాలకు పాకుతున్నట్లు వెల్లడవుతోంది.ఇది అత్యంత ప్రమాదకరమైన అంశం

### మత్తులో మునిగితేలుతున్న యువత...!

కొన్ని సంవత్సరాల క్రితం యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లడం అరుదుగా ఉండేది.కానీ నేడు మత్తుపదార్థాలు సేవించే వారిలో ఎక్కువగా 15-50 సంవత్సరాల్లోపు వారు ఉండటం విచారకరం.డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను కోల్పోతుంటారు,సన్నిహితులకు దూరంగా గడుపుతారు,కోపంగా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని అభిప్రాయం.డ్రగ్స్‌లో వివిధ రకాలు ఉంటాయి.ముక్కు ద్వారా పీల్చేవి,నోటితో తీసుకునేవి, ఇంజెక్షన్‌ల రూపంలో తీసుకునేవి, పొగపీల్చేవి.

### తాగే వారే... రవాణా దారుడు...?

డ్రగ్స్ కి ఎక్కువ అలవాటవుతూ మొదట్లో కొందరు మాత్రమే ఈ మత్తుకు అలవాటుపడి వ్యసనంగా మార్చుకొని,అక్కడితో ఆగకుండా పక్కవారిని ఈ మత్తు పదార్థాలు అలవాటు పడేలా చేసి క్రమంగా వారిని బానిసలుగా చేస్తారు.ఇలా బానిసలైన వారే ఎక్కువగా డ్రగ్స్ సప్లయ్ చేస్తుంటారు.

### మత్తు లక్షణం.. విలక్షణం..!

గంజాయికి అలవాటుపడిన యువకులు మిగతావారితో పోలిస్తే ప్రత్యేకంగా కనిపిస్తారు.ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమని స్తుండాలి. ఏదైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే యువకులు దీనివైపు మొగ్గు చూపుతారు. అలాంటి వారి ప్రవర్తన ఇంట్లోనూ వేరే విధంగా ఉంటుంది. ఒంటరిగా ఉండడం,ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా లేవడం,నేరుగా కళ్లలోకి చూడకుండా పక్కలకు చూస్తూ మాట్లాడడం లాంటివి.గంజాయి తాగేవారి కళ్లు మిగతా వారికి భిన్నంగా, కాస్త ఎరుపు రంగులో ఉంటాయి. వీరు ఒంటరిగా ఉండటానికి ఎక్కువగా ఇష్టపడతారు. మాట్లాడేట ప్పుడు కాస్త తడబడుతూ ఉంటారు.శుభ్రతపై మక్కువపోయి, మాసిన దుస్తులతో తిరుగుతు, గడ్డం మీసాలు తీయకుండా తిరుగుతారని,అడిగితే అదే ఫ్యాషన్ అంటూ సాకులు చెబుతుంటారు అని మానసిక నిపుణులు తెలుపుతున్నారు.మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిం డాలు, కిడ్నీ,టీబీ,క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు.మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే,ఇంకొంత మంది జీవచ్ఛవాల్లా కాలం గడుపుతున్నారు.

### పిల్లలపై తల్లిదండ్రుల శ్రద్ధ పెడితేనే భవిష్యత్తు.

పిల్లల నడవడిక,వారి అలవాట్లు,స్నేహాలు, చదువు మొదలైన వాటిని దగ్గరుండి పర్యవేక్షించే బాధ్యత తల్లిదండ్రులదే.ఎందుకంటే మొదట కళాశాల, తర్వాత ఇంట్లో యువత ఎక్కువ గడిపేది. ప్రస్తుతం తల్లిదండ్రులు ఇద్దరూ జాబ్‌లు చేస్తుండ టంతో పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతు ంది. అందువల్ల పిల్లలపై పర్యవేక్షణ కరువవు తుండటంతో వారు చెడు వ్యసనాల వైపు మొగ్గ చూపుతున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పిల్లల పట్ల తల్లిదండ్రుల గారాబం ఎక్కువ అవడంతో వా రు అడిగిందల్లా ఇవ్వడంతో ఎక్కువమంది యు వత డ్రగ్స్ కు అలవాటు పడుతున్నట్టు విశ్లేషకులు తెలుపుతున్నారు.

### మత్తు వద(ల్చ)ని అధికార గణం.. కనీసం అవగాహన కరువు.

రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతుంటే అధికారులు మత్తు(డ్రగ్స్) వినియోగం పట్ల యువతకు అవగాహన కల్పించాల్సింది పోయి నిమ్మకు నిరేత్తినట్లు ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల స్థాయిలలో యువతకు విద్యార్థులకు డ్రగ్స్ నివారణ పట్ల అవగాహన కల్పించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండ డంతోనే యువత విద్యార్థులు వ్యసనానికి గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల,కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించే విధంగా పాత్రికేయుల బృందం సంబంధిత రక్షణ వ్యవస్థకు విన్నవించిన ప్పటికీ, ఇప్పటికీ అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయక పోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి సంబంధిత అధికారులు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ మండలల ప్రజలు కోరుతున్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిది

(మొదటి పేజీ తరువాయి)

సన్మానించారు. అనంతరం ఇటీవల ప్రకటించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో ధర్మపురి నియోజకవర్గం నుండి నియోజక వర్గ అధ్యక్షులుగా అజయ్, ఉపాధ్యక్షులుగా రామ్, రందేని మొగిలి, పాల గణేష్ , ధర్మపురి మండల యూత్ అధ్యక్షులుగా తిరుపతి, వెల్గటూర్ మండల యూత్ అధ్యక్షులుగా రమేష్, బుగ్గారం మండల యూత్ అధ్యక్షులుగా అంజిత్, గొల్లపెల్లి మండల యూత్ అధ్యక్షులుగా గౌతమ్, పెగడపెల్లి మండల యూత్ అధ్యక్షులుగా అనిల్, ధర్మారం మండల యూత్ అధ్యక్షులుగా తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన యూత్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని అన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, వారి టీమ్ సభ్యులు ధర్మపురి నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేయడం జరిగిందని తెలిపారు. పార్టీ కష్ట కాల సమయంలో అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ జెండాను విడిచిపెట్టకుండా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డారని అన్నారు. అదే విధంగా నూతనంగా గెలుపొందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు పార్టీ సంక్షేమ ఫలాలను గడప గడపకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. బుధవారం పెద్దపెల్లిలో జరిగిన యువ వికాస్ బహిరంగ సభలో పాల్గొనేందుకు తరలి వచ్చిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దపల్లి సభలో తాను ప్రసంగించినప్పుడు ధర్మపురి దేవాలయ అభివృద్ధికి రూ. 50 కోట్లు, మురుగు నీటి వ్యర్థాలు పవిత్ర గోదావరి నదిలో కలవకుండా డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణానికి రూ. 17 కోట్లను మంజూరు చేయాలని, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. నైట్ కాలేజ్ పునః ప్రారంభం, శేగ్యాం బాధితులకు రూ. 18 కోట్ల రూపాయలను మంజూరు చేయడం, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరు వంటి అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ళ స్థలాల విషయంలో సీనియర్ పాత్రికేయుల సూచనలు, సలహాల మేరకు స్థలాలను ఇచ్చే బాధ్యత స్వయంగా తనే తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూకపల్లి డబల్ బెడ్ రూమ్ పనులను జనవరి లోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం పరిశీలించారు. పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుచున్న మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్ల నిర్మాణము వేగవంతం చేసి జనవరి మొదటి వారం వరకు పూర్తి చేయవలెనని నిర్దేశించినారు. నీటి సరఫరా ప్రతి బ్లాకు నీటి వసతి ఏర్పాట్లు ఎలాంటి లీకేజీలు లేకుండా అన్ని మరమ్మత్తులు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని నిర్దేశించినారు. ప్యానెల్ బోర్డులు అన్ని విధములుగా పూర్తి 520 గృహములు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని ఆదేశించినారు. సెప్టిక్ ట్యాంకులు నిర్మాణంలో సీపేజ్ వాటర్ తీసివేస్తూ బ్యాలెన్స్ వాటర్ ట్యాంకులు పూర్తి చేయవలెనని పంచాయతీరాజ్ ఈ ఈ ని ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, EEలు రెప ాామాన్, శేఖర్ రెడ్డి, DyEE రాజేశ్వర్, మిళింద్, జలంధర్, తహశీల్దార్ రామ్మోహన్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వర్చువల్ గా అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మీకిరణ్ (రెవెన్యూ), కలెక్టరేట్ సూపరింటే%శీ%డెంట్ మాధవి, గృహ నిర్మాణ శాఖ డీఈలు గంగాధర్, వెంకటరమణ, ఏఈలు పాల్గొన్నారు.



# ఎబివిపి శాతవాహన యూనివర్సిటీ శాఖ కమిటీ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎబివిపి శాతవాహన యూనివర్సిటీ శాఖ కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్ జిల్లా ప్రముఖ్ గిరిబాబు, విభాగ్ కన్వీనర్ అజయ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ అంజి, మహిళ కార్యకర్త కిరణ్మయి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎబివిపి జాతీయ నాయకుడు, రాష్ట్ర యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతంతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం జిల్లా ప్రముఖ్ గిరిబాబు మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ శాఖ నూతన కమిటీ ని ప్రకటించారు.యూనివర్సిటీ అధ్యక్షులుగా బాలకృష్ణ , మరియు కార్యదర్శిగా సాగర్ లను నియామకం కావటం జరిగింది.

# విజయవంతమైన కు.ని శిబిరం

**సూర్య జమ్మికుంట**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతమైంది డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ చందు సూపరిం డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వావిలాల ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత,కుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు ఆపరేషన్ల అనంతరం డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శ్యాం కుమార్ డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సూపర్వైజర్ సదానందం ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని హైదరాబాద్ లో తన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. గురువారం హుజురాబాద్ లో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని అన్నారు. పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇయ్యడానికి వెళ్తే విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు , మక్కపల్లి కుమారస్వామి, నాయకులు గందె శ్రీనివాస్, బిఆర్ఎస్వి నాయకులు విడపు అనురాగ్, శివసాయి, గాలి సాయి, అనుదీప్, విజయ్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 6 డిసెంబర్ 2024



## జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి

సూర్య బోయినపల్లి



బోయిన్పల్లి మండలంలో కోరం నుండి నల్గొండ వరకు చేపట్టబోయే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బోయిన్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 13 ఏళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నీరు గార్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను బలోపేతం చేయ డానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. చదువుతోపాటు ఉద్యోగాలు కూడా రావాలని స్కిల్ యూనివర్శిటీ నీ ఏర్పాటు చేశారని అన్నారు.ప్రతి నియోజక వర్గం లో దశల వారీగా ట్రైనింగ్ సెంటర్‌లను ప్రారంభించబోతున్నామని



అన్నారు. భవిష్యత్తులో చొప్పదండి నియోజక వర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతుందని అన్నారు. బోయినపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ను గత ప్రభుత్వం నీరు గర్చిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాల మొత్తం శిథిలావస్థకు చేరుతుందని తన దృష్టికి రాగానే స్వయంగా సందర్శించి పాఠశాలను ఉన్న సమ స్యలు తెలుసుకున్నానని అన్నారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని పాములు తెల్లు వస్తుండడంతో వెంటనే నూతనంగా నిర్మించిన అసంపూర్తిగా ఉన్న పాఠశాలను సందర్శించి జిల్లా కలెక్టర్‌కు సమస్య చెప్పగానే వెంటనే నిధులు మంజూరు చేసి పాఠశాలను పూర్తిస్థాయిలో రూపు దిద్దుకుందని అన్నారు. మిగతా సమస్యలు ఏమైనా ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలుపగానే చిన్న చిన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించమని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలు దీటుగా విద్య బోధనను అందించి రాబోయే అకాడమిక్ ఇయర్ వరకు పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠ శాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఈవో జగన్మోహన్ రెడ్డి, జెడ్పి సీఈవో వినోద్, తహ సిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, సెస్ డైరెక్టర్ కొట్ట పల్లి సుధాకర్, మండల విద్యాధి కారి శ్రావణ్, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు .

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

### - మధ్యాహ్న భోజన నిర్వాహకుల నిరసన - డిసెంబర్ 10, 11న టోకెన్ సమ్మె

సూర్య. ఇల్లంతకుంట




కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో మధ్యాహ్న భోజన నిర్వాహక కార్మికులకు 10 వేల జీతం ఇస్తానని చెప్పి అమలు చేయకుండా సంవ త్సరం కాలయాపన చేస్తుందని ఇల్లంతకుంట తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాల ఎదుట నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్, ఎంపిడిఓ, మండల విద్యాధికారి లకు సమస్యల డిమాండ్లపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్య దర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి అనేక ప్రభుత్వాలు మారు తున్న, మధ్యాహ్న భోజన కార్మికుల జీతభత్యాలు పెంచడం లేదని,సంవత్సరానికి మూడుసార్లు నిత్యవసర ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. జీతాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల మెస్ చార్జీలు పెంచక 3 సం.రాలు అవుతుందని, ప్రధాని నరేంద్ర మోడీ పెంచిన డబ్బులు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు రూ.74 పైసలు,6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఒక రూపాయి తొమ్మిది పైసలని,పేద పిల్లలపై ఎంత ప్రేమ వుందో అర్థమవుతుందని విమర్శిం చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలపై నిత్యవసర సరుకుల ధరలను పెంచి మోయలేని భారాన్ని మోపిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వంట చేసేందుకు లక్షల కొద్ది సరుకులకై కిరాణ దుకాణాల్లో అప్పులు చేసి భోజనాలు వడ్డీస్తున్నట్లు తెలిపారు.నెలల తరబడి బిల్లులు రాక ఇబ్బందు లకు గురవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఫెండింగ్ బిల్లులను చెల్లించాలని పలు మార్లు అధికారులకు, మెమొరండాలు అంద జేసిన పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.డిసెంబర్ 10,11 తేదీల్లో జరగ బోయే టోకెన్ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మి కులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనా లని పిలుపునిచ్చారు. జనవరి నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ తెలిపారు. ప్రభుత్వం ఒక విద్యా ర్థికి రూ.25లు చెల్లించాలని, గ్యాస్ సిలిండర్లు, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, సంవత్సరానికి రెండు జతల డ్రెస్ కోడ్ ఇవ్వా లని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వంటలు చేస్తున్న క్రమంలో, హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వ మే భరించాలని, 60 సంవత్సరాల నిండిన కార్మికులందరికీ నెలకు 5 వేలపెన్షన్, రాష్ట్రంలో 54,000, 2500 మంది కార్మికులు మధ్యాహ్న భోజన పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వీరం దరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాల ని, స్కీన్ వర్కర్ల వేతనాలు ఇవ్వాలని ఎంఈఓల ద్వారా ఐడెంటి కార్డులు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ప్రతినెల 5వ తారీఖు లోపల బిల్లులు చెల్లించాలని, రాగి జావా చేసినందుకు ఒక విద్యార్థికి రెండు రూపాయల చొప్పున చెల్లించాలని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజవ్వ, ఎండి. జుబే దా సంతోష, లత, వరలక్ష్మి, మంజుల, గిరిజ, రోజా, బాలమణి,సుగుణ, లక్ష్మి, వసంత, వజ్ర, దేవ, ముత్తవ్వ,పోచవ్వ, ఉన్నిసా బేగం,వివిధ గ్రామాల నిర్వాహ కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సూర్య తంగళ్లపల్లి



గోపాలరావు పల్లి గ్రామంలో బొలు గం రాజేశం, బొలుగం లక్ష్మిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు. లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మిరాల శ్రీనివాస్ యాదవ్, రాజు, లీజీవ్ రెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు

సూర్య.ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎర్రోజు సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గురువారం నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సంతోష్ను శాలువ కప్పి సన్మానించారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ తదితర నాయకులు వున్నారు.

## ఆర్టీసీలో ప్రజా పాలన దినోత్సవం

సూర్య సిరిసిల్ల టౌన్



ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విసి, ఎండి ఆదేశాల మేరకు సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ.ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచిత టికెట్ నేప థ్యంలో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి నేటికి సంవత్సరం అయినందున ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ వైజార్ రాజేశం, రామకృష్ణ, రామ్ రెడ్డి, ఏంఎఫ్ హర్భజన్ సింగ్, నక్క శ్రీనివాస్, వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ ఏ.రాజేందర్ రెడ్డి, వెల్ఫేర్ కమిటీ సభ్యులు వసంతరావు, శ్రీనివాస్, మల్లేష్, రఘు, రామరాజు, ప్రవీణ్, జలంధర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తెదేపాకి ఆదరణ

**- ఆవునూరి దయాకర్ రావు**

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల తెలుగు దేశం అడాక్ కమిటీ సభ్యులు తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం లోనీ 24, 26, 27,28 వార్డు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ 22 సంవత్సరాల నుండి తెలంగాణలో అధికా రంలో లేకపోయినా ప్రజల నుండి తెలుగుదేశం పార్టీకి ఆదరణ తగ్గలేదని రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ అందిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని అన్నారు.యువత కు ఉపాధి కల్పన,ఎన్టీఆర్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ నాణ్యమైన విద్యను అందించేందుకు తెలుగు దేశం పార్టీ కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఆడేపు లక్ష్మీ నారాయణ,మ్యాన వెంకటేశం, బింగి వెంక టేశం, గజ్జె అశోక్, మనోహర్ తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుడు మృతి

సూర్య బోయినపల్లి

విలాసాగర్ గ్రామానికి చెందిన గంగిపల్లి మల్లయ్య తండ్రి రాజయ్య వయ సు 85 సంవత్సరాలు కులం రజక అనువతడు గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయం లో మధ్యాహ్నం ఒంటిగంటకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని కొడుకు గంగిపల్లి రాజేశం ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్

సూర్య బోయినపల్లి

వరదవెల్లి గ్రామ శివారులోని వరద కాలువకు సంబంధించిన మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఒక మట్టి టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ స్టేషన్కుకు తీసుకువచ్చి మైనింగ్ అధికారులకు అప్ప చెప్పినట్లు ఎస్సై పృథ్వీ ధర్ గౌడ్ తెలిపారు. అక్రమంగా ఇసుక మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పర్పుల్ కలర్ డే

సూర్య వేములవాడ



వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం ప్రీ ప్రైమ రీ విద్యార్థినీ, విద్యార్థులకు పర్పుల్ కలర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ ప్రిన్సిపల్ రాజ గోపాల్ చారిలు మాట్లాడుతూఈ కార్యక్రమం నిర్వహించడం వలన పిల్లల కు కలర్స్‌పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు పర్పుల్ కలర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్ద పీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ జి.సునీత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌక




ర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారం టీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్‌లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని, గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వా నిదన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జగిత్యాల డిపో మేనేజర్ సునీత, కోరుట్ల డిపో మేనేజర్, మెట్పల్లి డిపో మేనేజర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 15 మందికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గురువారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్, నాయకులు చేట్ పల్లి సుధాకర్, బొడ్డు దామోదర్, శ్రీనివాస్ రావు,శ్రీరామ్ బిక్షపతి, మహిపాల్ రెడ్డి, మారుతి, గంగ నీలయ్య, చంద్రమౌళి, మల్లేశం, బుచ్చిరాజం, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యూత్ ప్రధాన కార్యదర్శిగా కటకం చంద్రశేఖర్

**సూర్య కోరుట్ల టౌన్**





రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ యూత్ స్థాయి కాంగ్రెస్ ఎన్నికలు ఆన్లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించగా, ఈ ఎన్నికల ఫలితాలలో జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా కోరుట్ల పట్టణానికి చెందిన కటకం చంద్రశేఖర్, కడకుంట్ల గంగాధర్‌లు భారీ మెజారిటీతో గెలుపొందారు. తమ గెలుపుకు కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు సుప్రీం కోర్టు న్యాయవాది  కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పూదరి రమేష్

**సూర్య వెల్గటూర్**



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పూదరి రమేష్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నావంతుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఆహర్నిశలు కష్టపడి అందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ విప్ సహాయ సహకారాలతో పరిష్కరించే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సేంద్రీయ ఎరువులతో పంటలు సాగు చేయాలి

**- ఏవో మండల రాజకుమార్**

**సూర్య బీర్పూర్**



నేలను సంరక్షించుకోవాలని, నేలను రసాయనాలతో కలుషితం చేయకుండా సేంద్రియ ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి మండల రాజ్ కుమార్ అన్నారు. ప్రపంచ నేల దినోత్సవంను పురస్కరించు కొని గురువారం బీర్పూర్ మండల రైతువేదికలో మండల స్థాయి రైతుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పంట మార్పిడి చేసుకోవాలని, కొయ్యకాళ్ళు తగలబెట్టకుండా కలియదున్నలని రైతులకు సూచించారు. అనంతరం రైతులు తమ భూములలో భూసార పరీక్షలు ఏ విధంగా చేసుకోవాలో క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు తీసే పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో మంగేల క్లష్టర్ ఏఈవో అయ్యోరి వినోద్, కోల్వాయి క్లష్టర్ ఏఈవో శిరీష, బీర్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ ఉరడి కొమురెల్లి, ధర్మపురి ఏఎంసి డైరెక్టర్ ఏనుగు జోగిరెడ్డి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ పరీక్షల క్యాంపు విజయవంతం

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం లయన్ సభ్యులు చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్ సిటిమెన్ టైలర్ లో ఉచిత షుగర్ టెస్ట్ క్యాంపు నిర్వహించారు.ఇందులో భాగంగా టైలరింగ్ కార్మికులకు, ఇతరులకు 60 మందికి టెస్ట్ చేసి షుగర్ అధికంగా ఉన్న వారిని డయాబెటాలజిస్ట్ డాక్టర్లకు సంప్రదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, సామల శ్రీహరి, శ్రీరాముల సుదర్శన్, కట్ల శ్రీనివాస్, వడ్లగట్ట గోపి, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లాపి ఉద్యోగుల, పెన్షనర్ల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల**



ఎల్లాపి ఉద్యోగుల,విశ్రాంత ఉద్యోగుల జిల్లా ఎన్నికలు జిల్లా కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.గౌరవ అధ్యక్షుడుగా పూసాల ఆశోక్ రావు, గౌరవ సలహాదారుగా సాయిని లక్ష్మీ కాంతా రావు, గౌరవ న్యాయ సలహా దారుగా వీరమల్ల మురళీ మనోహర్ రావు, జిల్లా అధ్యక్షుడుగా వేల్మూల ప్రకాష్ రావు,కార్యదర్శిగా కందునూరి రాజు, అసోసియేట్ అధ్యక్షుడుగా వి.ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షులుగా కోరుకంటి ప్రసాద్ రావు, గాదె నర్సింగా రావు, చందా కిషన్ రావు, కోశాధికారిగా నాయిని సంజీవ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తుల సంజీవ రావు, సంయుక్త కార్యదర్శులుగా రాచకొండ నర్సింగా రావు, జాజా రవిందర్ రావు,తూము రామారావు, వి.శితేందర్ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర కన్వేనర్ రాచకొండ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్నికల పరిశీలకులుగా తూము పృథ్వీదర్ రావు, మాదాసు మోహన్ రావులు వ్యవహరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికయిన ప్రకాష్ రావును,కార్యవర్గ ప్రతినిధులను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, రాష్ట్ర, జిల్లా ఎల్లాపి ఉద్యోగ,పెన్షనర్ల సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.

## నేడు కోరుట్లలో ఆరట్టు

**సూర్య కోరుట్ల టౌన్**

పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం ఆరట్టు మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తెలిపారు.కేరళలోని శబరిమలలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ మహోత్సవాన్ని పట్టణంలోని మహదేవ స్వామి దేవాలయం నుండి శోభాయాత్రగా బయలుదేరి కోరుట్ల పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగిస్తూ వేటతుల్లి ఆటలతో భజన సంకీర్తనలతో అయ్యప్ప దేవాలయానికి చేరుకుంటారనీ ఈ మహోత్సవంలో స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## కొడిమ్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాజుల అజయ్ గౌడ్

**- హ్యాట్రిక్ విజయం సాధించిన అజయ్ గౌడ్**

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన యూత్ కాంగ్రెస్‌లో అంతర్గత ఎన్నికలు జరగగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల అధ్యక్షుడిగా ఎన్నికల్లో పోటీ చేసిన నాచుపల్లి గ్రామానికి చెందిన గాజుల అజయ్ గౌడ్‌కు 714 ఓట్లు, కొడిమ్యాల పట్టణానికి చెందిన లింగాల అజయ్‌కు 95 ఓట్లు పోల్ అయ్యాయి. మండల అధ్యక్షుడిగా గాజుల అజయ్ గౌడ్ 619 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించాడు. 2016లో, 2022లో, 2024లో వరుసగా మూడవ సారి మండల అధ్యక్షుడు కావడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. తన ఎన్నికకు అండగా నిలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, మండల కాంగ్రెస్ నాయకులకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు, మూడవ సారి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన గాజుల అజయ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ ఎస్ యూ ఐ జాయిన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో గురువారం ఎన్ ఎస్ యూ ఐ జాయిన్ పోస్టర్‌ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ఆవిష్కరించారు. చెట్టే భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి విభాగం నాయకులు ఉన్నారు.

## 1లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణానికి చెందిన మతీన్ షరీఫ్ ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో భాదపడుతుండగా వార్డు నాయకులు ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. కాగా నిమ్స్‌లో చికిత్స నిమిత్తం 1 లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి ని సిఎం సహాయ నిధి ద్వారా షరీఫ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమాల రాజ్ కుమార్, మోబిన్, మొయిన్, జమీల్ జమ్మూ,అజాం తదితరులు పాల్గొన్నారు.

# నేలల స్వభావాన్ని బట్టి పంటలు వేసుకోవాలి

- రైతులందరూ రసాయనిక మందులు వాడకుండా ప్రకృతి సేద్యం వైపు ఆసక్తి చూపాలి
- నేడు ప్రపంచ మృత్తికా దినోత్సవం
- పాలకుర్తి, ధర్మారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులు నేలల స్వభావాన్ని బట్టి పంటలు వేసుకోవాలని పాలకుర్తి, ధర్మారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం పై ఏ.ఈ.ఓ లో గురువారం ప్రతి రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు తీసే పద్ధతి పై వారికి అవగాహన కల్పించారు. పొలాల్లో మట్టి నమూనాలు రైతులు స్వచ్ఛందంగా మాకు అందించి మా ద్వారా మట్టి పరీక్షలు చేసుకొని వారి నేల స్థితి అధ్యయనం చేయించుకోవాలని, మన మట్టిలో వుండే పోషకాలు ఏమిటి, సాగు భూములు బాగుండా లంటే వాటిని ఎలా నిర్వహించుకోవాలి అనే విషయాలపై రైతులు శ్రద్ధ చూపాలన్నారు. సేంద్రియ కర్బనాన్ని మూడు స్థాయిల్లో తక్కువ -



0.50 శాతం లోపు, మధ్యస్థం- 0.50-0.75 శాతం మధ్య, అధికం- 0.75శాతం కన్నా ఎక్కువ లెక్కిస్తారన్నారు. రైతుల పంట క్షేత్రాల్లో మట్టి నమూనాలను సేకరించి చేసిన పరీక్షల ఫలితాలను గతంలోనే రైతులకు అందజేశామని అన్నారు. భూసార పరీక్షలతో రైతులకు అనేక ప్రయోజనాలున్నాయని, పంట క్షేత్రాల్లోని మట్టిని సేకరించి భూసార పరీక్ష చేయించిన తర్వాత ఫలితాలకు అనుగుణంగా పంటలు సాగు చేసి మంచి దిగుబడులు సాధించడానికి అవకాశం ఉందని, పంట క్షేత్రంలోని మట్టిలో ఎంత మోతాదులో భాస్వరం, నత్రజని, పొటాష్, సూక్ష్మ పోషకాలు ఉన్నాయనే విషయం వెల్లడవుతుంది. ఆ ఫలితాలను బట్టి పంటల మార్పు, సాగుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జయ్యారం క్లస్టర్ ఏం.యోజన, ఏఈఓ పాలకుర్తి కె. శశిధర్, ఏఈఓ దొంగతుర్తి క్లస్టర్ వినీత్, ఏఈఓ కట్టికనపల్లి క్లస్టర్ సతీష్, ఏఈఓ ధర్మారం క్లస్టర్ అఖిల, ఏఈఓ మేడారం క్లస్టర్ అజీజ్ ఖాన్, ఏఈఓ మల్లాపూర్ క్లస్టర్ కొక్కుల శివకృష్ణ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు.

## పెద్దపల్లిలో యువ వికాస సభ విజయవంతం పట్ల హర్షం వ్యక్తపరచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, మంథని**

మంథని పట్టణంలో ప్రెస్ క్లబ్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి నాయకులు ఆయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లిలో నిర్వహించినటువంటి యువ వికాస సభని విజయవంతం చేయడానికి కృషిచేసిన మండల,మున్సిపల్, అన్ని గ్రామాల ముఖ్య నాయకులకు, రైతులకు,ఆడపడుచులకు అనుబంధ సంఘాల నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు దాదాపు మూడు రోజులు శ్రమించి అందరిని కోఆర్డినేషన్ చేసుకుంటూ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహార



మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సభా ప్రాంగణంలో మంథని నుండి శివ్వారం మధ్య గోదావరి నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణం శంకుస్థాపన 125 కోట్లు,మంథని - శ్రీపాద మార్గ్ బైపాస్ శివ కిరణ్ గార్డెన్ మీదుగా గంగాపురి వరకు శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు 162 కోట్లుతో శంకుస్థాపన, ఎగ్లాస్ పూర్ నుండి ఖమ్మం పల్లి వరకు 11కోట్ల 90 లక్షలతో రోడ్డు వెడల్పు కు శంకుస్థాపన, మంథని ప్రభుత్వ వైద్యశాల 30 పడకల నుండి రూ.22 కోట్లతో 50 పడకలగా నూతన నూతన ఆస్పత్రి మంజూరు చేసిన ప్రభుత్వం,నాలుగున్నర కోట్లతో మంథని ఆర్ అండ్ బి అతిథి గృహం మంజూరు, పెద్దపల్లి జిల్లా గుంజపడుగులో రూ 24.5 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు, ఐదు కోట్లతో దాదాపు మంథని మున్సిపాలిటీ గంగపురి వద్ద నూతన సబ్ స్టేషన్ మరియు ముత్తారం మండలం పోతారం కొత్త సబ్ స్టేషన్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రానున్న రోజులలో గజ్వేల్ సిరిసిల్ల సిద్దిపేట అంతకన్నా ఎక్కువ అభివృద్ధి చూపిస్తారని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల బానయ్య, ఎరుకల ప్రవీణ్,జనగామ నర్సింగరావు,కుడుదుల వెంకన్న,ఉదరి శంకర్,మంథని సత్యం,ఐలి శ్రీనివాస్,పర్వేవెన మోహన్ మంథని రాకేష్, గొల్లపల్లి శ్రీనివాస్,ఆర్ల నారాయణ,కాసిపేట బాబు, ఎరుకల సురేష్,క్రాంతి,చెంద్రు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రంలోని శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కుమారి త్రిదండి చందనను కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ కుమారి త్రిదండి చందనను కలిసిన వారిలో శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, డాక్టర్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మాజీ ఎంపీటీసీలు కొత్తూరి మొండయ్య, సాధనవేన కొమురయ్య, యువత అధ్యక్షులు సొన్నాయి టెన్ కం శివరామకృష్ణ తదితరులున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్జీ-2 జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ జీడీకే-7 ఎల్ఈపి గనిలో ప్రమాదవ శాత్తు మరణించిన హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి సంబంధించిన కంపెనీ నుండి రావలసిన బెనిఫిట్స్ తదితర విషయాలపై మాట్లాడిన త్వరితగతిన వచ్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీల్ పల్లి గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, పర్సనల్ డీజీఎం అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, యూనియన్ నాయకులు జిగురు రవీందర్, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నేతను పరామర్శించిన సింగరేణి బాస్

**సూర్య-గోదావరిఖని**



సీనియర్ కార్మిక నేత, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పూర్వ అధ్యక్షులు వై.గట్టయ్య ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ ఎన్.బలరాం గురువారం రాత్రి పరామర్శించారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అనేక ఉద్యమాల్లో గట్టయ్య కీలకపాత్ర పోషించి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న సీఅండ్ఎండి బలరాం రాత్రి పది గంటల సమయంలో గట్టయ్య ఇంటికి స్వయంగా వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించారు. సీ అండ్ ఎండి రామగుండం రీజియన్ ఉన్నతాధికారులు ఉన్నారు.

## దివ్యాంగులు ఆటల పోటీల్లో ప్రతిభ చాటాలి

- ఎంఈఓ విజయ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



దివ్యాంగులు ఆటల పోటీల్లో ప్రతిభ చాటాలని కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈఓ విజయ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఉర్దూ మీడియం హెచ్ఎం ఖలీదా బేగం మరియు జిల్లా పరిషత్ పాఠశాల కమాన్ పూర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల జి సరళ గ్రామ పంచాయతీ కార్యదర్శి కానిగంటి రాజ్ కుమార్, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు శారదా దేవి పి ఈ టి రేణుక తో పాటు సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగులను దివ్యాంగుల మాదిరిగా చూడకుండా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. నేడు దివ్యాంగులు ఎందరో ఉన్నత స్థాయి ఉద్యోగాలు కూడా కొనసాగుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు ప్రభాకర్ మీదగొని, శ్రీనివాస్ ఉన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడాలి

- విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో ప్రిన్సిపాల్

**సూర్య, మంథని**



తమ పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో తల్లిదండ్రులు తోడ్పడాలని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. గురువారం మంథని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు, వారి తల్లి తండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తాము ఎంత చదువు చెప్పినా ఇంటివద్ద ఎలా చదువుతున్నారో అనే విషయమై పేరెంట్స్ తెలుసుకొనే ప్రయత్నం చేయాలన్నారు. ఇంటి వద్ద పిల్లలు సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కుపోకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తల్లిదండ్రులు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 598 మందికి ఉద్యోగ నియామకపత్రాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 598 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, బుధవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు, సింగరేణి సీ అండ్ ఎండీ నూనవత్ బలరాం నాయక్‌లు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పా) జీ.వెంకటేశ్వర్ రెడ్డి, జీఎంలు ఎస్టీఎం.సుభాని (సీడీఎన్), డీ. లలిత్ కుమార్(ఆర్జీ-1),బండి వెంకటయ్య (ఆర్జీ-2), నరేంద్ర సుధాకర్ రావు (ఆర్జీ-3),కొప్పుల వెంకటేశ్వర్లు (ఏపీఏ)లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో శ్రీ శతచండీ మహాయాగం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అమ్మ వారి ఆరాధన వలన అష్టఐశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తద్వారా శాంతియుతమైన జీవితాన్ని కొనసాగిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి రుత్వికులతో కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నుండి రుత్వికుల వేద పఠనంచే వైభవోపేతంగా, శోభాయమానంగా నిర్వహింపబడే శ్రీ శతచండీ మహాయాగం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపాకటాక్షములతో అల్ఫోర్స్లో చండీ మాతను చాలా గొప్పగా ఆరాధించడం జరుగుతుందని తెలుపుతూ రేపటి నుండి అనగా తేది: 06-12-2024 నుండి 08-12-2024 వరకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా వేద మంత్రాల మధ్య



గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడునని, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వం జీ మహారాజ్ విచ్చేస్తున్నారని చెప్పారు.

**- 06-12-2024**

ఉ.9గం.లకు స్థాపిత దేవత ఆరాధన మరియు చండీ పారాయణములు

ఉ.9-45ని.లకు "అల్ఫోర్స్" అన్ని విద్యాసంస్థల నూతన విద్యాసంవత్సర రిజిస్ట్రేషన్లు ప్రారంభం

సా.4గం.లకు మహాలింగార్చన, క్రమార్చన

**- 07-12-2024**

ఉ.9గం.లకు స్థాపిత దేవత ఆరాధన, చండీ పారాయణములు

సా.4గం.లకు శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము

**- 08-12-2024**

ఉ.9గం.లకు చండీ హెూమము మ.12:15ని.లకు విశిష్ట అతిథి కరకమలముతో మహా పూర్ణాహుతి నిర్వహించబడునని అనంతరం వారి అనుగ్రహభాషణం ఉంటుందని చెప్పారు. మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉ.8:30ని.ల నుండి మ.12:30ని.ల వరకు, సా.4 గం.ల వరకు వైదిక కార్యక్రమములు,ప్రతిరోజు అమ్మవారి తీర్థప్రసాదాలు వితరణ చేయబడునని చెప్పారు. ఇట్టి భగవత్ కార్యక్రమమంలో ప్రజలందరూ పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగాలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలసిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

## - విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్య కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలలు, హాస్టళ్లను ఆయన సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలన్నారు. శుభ్రమైన మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. 15 రోజులకు ఒకసారి వాటర్




ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. వంట పాత్రలను, వంట చేసే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పేర్కొన్నారు. బయట నుంచి వచ్చే ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ లోకి అనుమతించరాదని తెలిపారు. హాస్టల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ అవసరమైన మేరకే ఆహార సరుకులకు ఇండెంట్ సమర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. శీతాకాలం నడుస్తున్నందున ఎక్కడైనా గీజర్లు పాడైతే వెంటనే మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. హాస్టళ్లకు నాణ్యమైన సరుకులను ఎంపిక చేసామని, సరఫరాదారు నాసిరకం సరుకులు సప్లై చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ గారి జన్మదినాన్ని బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ,జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వారు మాట్లాడుతూ శ్యామ్ కనకాల బీసీ యువకుల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని అన్నారు. బీసీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారాణి తెలిపారు. వారు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కరీంనగర్ బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారొజు రాకేష్ చారి, నాయకులు మంద వెంకన్న, బోయినీ ప్రశాంత్, పోకల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల వితరణ

**సూర్య,రాయికల్**



మండలంలోని ఉప్పుమడుగు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అల్లిపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పొలస శ్రీధర్ 60 మంది విద్యార్థులకు టి. షర్ట్స్ ఉచితంగా అందిం చారు.వీరిని పాఠశాల ప్రధానోధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# అడిగితే అరెస్టులు..ప్రశ్నిస్తే కేసులు..నిలదీస్తే బెదిరింపులా..

**- రాజ్యాంగ హక్కులను ఉల్లంగిస్తున్న కాంగ్రెస్**

**- మాజీ శాసన సభ్యుడు సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



అన్యాయాన్ని నిలదీస్తే బెదిరింపులు చేస్తూ భారత రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నారని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు. బిఆరెస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును నిరసిస్తూ గంగాధర మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారన్నారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తే, బిఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారని, అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కి తరలించారని అన్నారు.ప్రజల పక్షాన ప్రశ్ని స్తున్నందుకు, సహించలేక హరీష్ రావుపై అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నారని అన్నారు. తప్పుడు కేసులు బనాయించడం, యావత్తు తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిఆరెస్ నాయకులపై లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపమన్నారు. శిక్ష పడేంత వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ప్రశ్నిస్తూనే ఉంటారన్నారు బిఆరెస్ నాయకులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకొని, విడుదల చేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ రావు, మడ్లపల్లి గంగాధర్, దామోదర్, లక్ష్మి రాజం, నజీర్ తదితరులు ఉన్నారు.

# భారత రైల్వేలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు డిఎంఆర్ కే స్ వైపే మొగ్గు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




భారతదేశవ్యాప్తంగా రైల్వే శాఖలో జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బి ఎం ఎస్ అనుబంధ సంఘమైన దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం (డి ఎం ఆర్ కే స్) వైపు కార్మికులు మొగ్గు చూపుతున్నారని బి ఎం ఎస్ నేతలు తెలిపారు.గురువారం రోజున బి ఎం ఎస్ నేతలు కరీంనగర్లో మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్లోని కరీంనగర్ కార్మికులందరూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్నారన్నారు. ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ అసోసియేషన్, ఆర్ కె టి ఎ, ఏఐఆర్టియు, ఎస్ సి ఎస్ ఆర్ టీ ఏ, రైల్వే ఇంజనీరింగ్ ఫెడరేషన్, ట్రైన్ కంట్రోల్ మేనేజర్ అసోసియేషన్ మద్దతుతో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం దూసుకుపోతుందని, కచ్చితంగా సంఘం ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు రైల్వే నాయకులు జడ్ డబ్ల్యూ సి మెంబర్ బొమ్మనవేని చంద్రమౌళి, డివిజన్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ పోతరవెన కుమారస్వామి, బూర్ల తిరుపతి, కొత్త శ్రీనివాస్లను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, కరీంనగర్ జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆర్నకొండలో రైతు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హైదరాబాద్ ఐసీఎం శ్యాం కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంత్రుత్వ శాఖ సహకార సంఘానికి కేటాయించడం జరిగిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై విత్తనాలు సబ్సిడీలోన్ రైతులకు అనేక రకాలుగా సేవలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నా యని అన్నారు. ఈ సమావేశంలో సహకార సంఘం అధ్యక్షులు మినపల తిరుపతిరావు, సంఘ సీఈవో, కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చీకటి కుమారస్వామి, సంఘ సభ్యులు గాండ్ల రవీందర్, పశువుల సుధాకర్, మానుపాటి లచ్చయ్య, సంఘ సభ్యులు, రైతులు సహకార సంఘ అవగాహన సదస్సుకు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

**సూర్య మల్యాల**



మల్యాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి కే రామ్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రామ్ మధ్యాహ్నం భోజనం స్టాక్ రిజిస్టర్ బియ్యం నిల్వలను వంట పాత్రాలను వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు. రోజు వంటలు ఎలా ఉంటున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయ సింహారావు ప్రిన్సిపాల్ స్రవంతి తదితరు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఇన్నారం సాగర్

**సూర్య వేములవాడ**



యువజన కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఇన్నారం సాగర్ ఎన్నికయ్యాడు. రెండు నెలల క్రితం ఆన్లైన్లో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు బుధవారం వెలువడగా సాగర్ తన సమీప ప్రత్యర్థిలపై భారీ మెజారిటీతో విజయం సాధించాడు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువకులకు ధన్యవాదాలు తెలిపాడు. ముఖ్యంగా తన గెలుపులో కీలక పాత్ర పోషించి తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాగర్కు నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ లోని ప్రజా భవన్‌లో గురువారం మానకొండూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలకు ఎన్నిక కాబడిన కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులను సన్మానించడం జరి గింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంధానకర్తలుగా పని చేయాలని పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ ణ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా అల్ల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోండ్ర సురేష్ మానకొం దూర్, కర్ర మణికంఠ తిమ్మాపూర్, రాపోలు నవీన్ గన్నేరువరం, కర్రావుల సందీప్ బెజ్జంకి, ఎర్రోజు సంతోష్ ఇల్లంతకుంటలు గురువారం మర్యాదపూర్వ కంగా ఎమ్మెల్యేను క్యాంపు కార్యా లయంలో కలిసినప్పుడు ఆయన వారిని శాలు వాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం లోనే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాల న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజావిజయోత్సవాల్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేయాలన్నారు. అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన వారిని గెలిపించే బాధ్యత యువజన కాంగ్రెస్ పైననే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మానకొండూ ర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, గోగూరి నర్సింహారెడ్డి,బండారి రమేశ్, పోలు రమేశ్,పోలు రాము, ఇర్ఫాన్, ఆశిష్ పాషా, మాతంగి అనిల్, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి

**- ఎస్ఐ వినోద్ కుమార్**

**సూర్య, హుజురాబాద్**



యువత చదువుకునే సమ యంలో క్రమ శిక్షణ కలిగి ఉండాలని, చదువు పట్ల శ్రద్ధ వహించాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని హుజు రాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మి శెట్టి వినోద్ కుమార్ అన్నా రు. గురువారం హుజురాబాద్ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో పోషకులతో సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ వి. అంజ నేయ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తులో ఇంటర్మీడియట్ ఒక ముఖ్యమైన ఘట్టమని అన్నారు. ఈ సమయంలో యువత ఆలోచనలు పక్కదారి పడితే భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. స్నేహితులు సమాజం, టీవీ, ఇతర అంశాల ప్రభావం యువతి, యువకులపై పడుతుందని, దానిని ఎదుర్కొన్నప్పుడే దురలవాట్లకు దూరంగా ఉండగలుగుతారని అన్నారు. అనంతరం ప్రిన్సి పాల్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతంను పెంచడం, విద్యార్థుల ఉత్తీర్ణత సాధించడం, డ్రాప్ ఔట్ విద్యార్థులను గుర్తించి వారికి చక్కని మార్గదర్శకాలు ఇచ్చి కళాశాలకు వచ్చే విధముగా సూచనలు, చరవాణి వాడకం కలిగే దుష్పరిణామాలు, కళాశాలలో చేపట్టే సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, ఎన్ఎస్ఎస్, స్టడీ అవర్స్, క్రమశిక్షణ అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, తులసి దాసు, బండి రాజశేఖర్, వాసుదేవా రావు, మల్లారెడ్డి, వార్డెన్ సుమన్, రాజేశ్వరి, పద్మ, శ్రీమతి, వసంత, చంద్రశేఖర్, సయ్యద్ అజీమ్, బుచ్చయ్య, రమేష్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సన్మానించిన పురుమల్ల

**సూర్య, కరీంనగర్ టౌన్**



ఈ నెల 1న మంచి ర్యాల జిల్లాలో జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీల్లో సబ్ జూనియర్ విభా గంలో 100 మీటర్స్ రన్నింగ్,లాంగ్ జంప్‌లో కరీంనగర్ జిల్లాకు చెందిన నూరెన్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కరీంనగర్ జిల్లా నుండి 2 బంగారు పతకాలు సాధిం చింది. ఈ సందర్భగా నూరెన్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల శ్రీనివాస్, మైనారిటీ సెల్ జిల్లా ప్రెసి డెంట్ మహమ్మద్ తాజుద్దీన్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జాఫర్, ఖాజాలు కలిసి అభినందనలు తెలిపారు.

## కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**సూర్య, కరీంనగర్ టౌన్**



రేకుర్తిలోని 19వ డివిజన్ ప్రాంతం లోని సంచార నివాస నిరుపేద లకు, వృద్ధులకు చలి నుండి రక్షణ కొరకు కృషి యూత్ అసోసియే షన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేసినారు.కరీంనగర్ హౌసింగ్ బోర్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమ ంలో వృద్ధులకు 30 దుప్పట్ల పంపిణీ చేసినారు.కృషి యూత్ అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండి ఉన్నతమైన చదువులు చదివి సంపాదిస్తూ తమ వంతు సామాజిక సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్ర య్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శ్రీనివాస్, బోర్లకుంట రేవంత్, కొండు కిరణ్ కుమార్, మునిందర్, శ్రీహరి, విష్ణు, యూనస్ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ మీట్‌కు చొప్పదండి వాసి ఎంపిక

**సూర్య, చొప్పదండి**

రాజస్థాన్లో జరిగే ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ పోటీలకు సిరిసిల్ల హెడ్ క్వార్టర్ లో పనిచేస్తున్న చొప్పదండి కి చెందిన హెడ్ కానిస్టేబుల్ యామ మల్లేశం ఎంపికయ్యాడు. హైదరాబాదులో జరిగిన ఎంపిక పోటీలలో మల్లేశం ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఆల్ ఇండియా మీట్ పోటీలకు ఎంపికైన యామ మల్లేశం ను పలువురు అభినందించారు.

## ప్రపంచ నేలల ఘనంగా దినోత్సవం

**సూర్య, కొత్తపల్లి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ఆధ్వర్యంలో ఈరోజున బద్దిపల్లి రైతు వేదికలో ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా దత్తత గ్రామం నాగులమల్యాల ఇతర పరిసర గ్రామలైన బద్దిపల్లి, కొండాపూర్ గ్రామ రైతులకు అవగాహన సదస్సు, భూసార కార్డుల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతునాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటాలి

**- ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థిని,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం తమ సత్తా చాటాలని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని చిరుత పరిణీతని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో అత్యంత ప్రతిభ కన బరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 8 నుండి మధ్యప్రదేశ్‌లోని మాండుసర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున మంచి పేరు రాష్ట్రానికి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోదండ రెడ్డికి కాంగ్రెస్ నేతల స్వాగతం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నేలల దినోత్సవం, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవం గ్రామ నవ నిర్మాణ సమితి స్వర్ణోత్సవం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జమ్మికుంటకు రాగా జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు.

## అంగన్ వాడి పిల్లలకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి అంగన్ వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తూ, అంగ న్ వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్ గా ఆధునికరిస్తూ ప్రీ ప్రైమ రీ స్కూల్ పిల్లలకు నూతనంగా యూనిఫామ్ అందిస్తూ అంగన్ వాడి కేంద్రాలు పిల్లలను ఆకర్షిస్తున్నాయి. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురువారం అంగన్ వాడి పిల్లలకు స్కూల్ యూనిఫామ్ పంపి ణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెపి కార్యదర్శి యశోద, హెచ్ ఎం శైలజ, వివోఏ లు రాజ్యలక్ష్మి, సునీత, ఎఫ్ఏ స్వరూప, ఆయాలు స్వరూప, రాజమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఆటోలకు గండంగా మారిన మహాలక్ష్మి పథకం

**- 7న ఆటోలు బంద్**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆటోలకు గండంగా మారిందని ఏఐఆర్టీ డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో ఆటో బంద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో 7న జరిగే ఆటో, క్యాబ్, టాటా ఏసీ బంద్ విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్ కు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని అన్నారు. రాష్ట్ర నాయకులు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం కార్మికులను చర్చలకు పిలవకుండా కాలయాపన చేసిందని తెలిపారు. ఇప్పుడు బంద్ వాయిదా వేయడం అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కదిరె రమేష్, తోట కిషన్, పెండ్యాల కిరణ్, ముప్పు అరుణ్, మచ్చ అరుణ్ కుమార్, శనిగరం కుమా ర్, బిక్షపతి, సాంబయ్య, పవన్, కచ్చర కుమార్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య, జమ్మికుంట**



హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడం పట్ల జమ్మికుంట మునిసిపల్ చైర్మన్ తక్కళ్ల పల్లి రాజేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయ డమే కాకుండా సంఘీభావం తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావుని కూడా అరెస్ట్ చేయడం అన్యా యం అని ఆరోపించారు. ఈ సమావేశంలో పాక్స్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,గాజుల భాస్కర్,పాతకాల రమేశ్,బి ఆర్ ఎస్ నాయకులు మద్ది సంపత్,భోగం వెంకటేష్, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాలపై బిజెపి బైక్ ర్యాలీ

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు అనేక హామీలు ఇచ్చి అందు లో 6 హామీలు 66 అబద్ధాలు ఇచ్చి మోసం చేసినందుకుగాను మండలంలో బిజెపి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసా లను తెలియజేస్తూ మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి సదానందం, రవీందర్, కొండల్ రెడ్డి, నాయ కులు రాజమల్లు, శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్, బాబు రావు, యువ నాయకులు నవీన్, హరీశ్ శంకర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సదానందం, అనిల్, ప్రశాంత్, మండవ వెంకటేశ్వర్, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా థామస్

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన సొల్లు వై. థామస్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించిన థామస్, పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో థామస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. థామస్ ఎన్నిక పట్ల హుజురాబాద్ ప్రాంత కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన

# గ్రామీణ యువతీ "లావణ్య"

**- కోచింగ్ లేకుండా నాలుగు ప్రభుత్వ కొలువులు - భర్త ప్రోత్సాహమే ఆమెకు కొండంత అండ**

**సూర్య గంభీరావుపేట**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టసాధ్యమైన రోజుల్లో ఏకంగా నాలుగు ఉద్యోగాలకు యువతి ఎంపికై పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ధైర్యం పట్టుదల కృషి ఆమెను ఈ స్థాయికి చేర్చాయి. నాలుగు ఉద్యోగాలు సాధించిన నర్మాల గ్రామానికి చెందిన యువతి లావణ్య పై సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం... గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన( పోతిరెడ్డి ) లావణ్య మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎమ్మెస్సీ బీఈడీ పూర్తిచేసింది. భర్త శ్రీకాంత్ ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం కచ్చితంగా సాధించాలని కష్టపడి ఆత్మవిశ్వాసంతో ఎలాంటి కోచింగ్ లేకుండా సొంత ప్రిపరేషన్తోనాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. డీఎస్సీ 2024 ఫలితాలలో ఎస్ ఏ 1:3 కి సెలెక్ట్ అయింది. కేజీబీవీ 2024 బయో సైన్స్ సి ఆర్ టి కి ఎంపిక కావడం, గ్రూప్1 మెయిన్ కూడా అటెంప్ట్ చేసింది రిజల్ట్ రావాల్సి ఉంది. ఇటీవల విడుదలైన 2024 హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఉమెన్స్ స్టేట్ 6 ర్యాంక్, జోనల్ 2 ర్యాంక్ సాధించింది. గ్రూప్4 లో ఎంపికై సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల



నర్మాల లో జూనియర్ అసిస్టెంట్ గా నియామక పత్రం అందుకుంది. ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించడంతో లావణ్య పలువురికి ఆదర్శంగా నిలిచింది.

**-భర్త ప్రోత్సాహం..కృషి పట్టుదలతో..**

జీవితంలో ఏదైనా కృషి పట్టుదలతో సాధ్యమవుతుందని, ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమయ్యే నేపథ్యంలో తన భర్త ప్రోత్సాహమే తనకి కొండంత అండ అని తనకు భర్త ఆదర్శమని తన ప్రిపరేషన్ సమయంలో మండల కేంద్రంలో గల గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడిందని లావణ్య చెప్పుకొచ్చారు.

# ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - ప్రభుత్వ ఏడాది పాలనపై మీడియా సమావేశం**

**సూర్య రుద్రంగి**

ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం తెలంగాణ రాష్ట్ర%శీ%లో అరాచక పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించరని పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ముందుకు సాగుతున్నమన్నారు. గడిచిన పదేండ్లలో విధ్వంసానికి గురైన వ్యవస్థలను ఒక్కటొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం చక్క దిద్దుతున్నామన్నారు. అధికారం చేపట్టిన రోజు నుంచే తెలంగాణలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొందని అందులో భాగంగానే డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకురాష్ట్ర ప్రభుత్వం ప్రజాఅ పాలన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పల్లె పల్లెకు, ప్రతి బస్తీకి అధికారులను పంపించి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి సంక్షేమ



పథకాలకు అర్హులైన వారందరి నుంచి దరఖాస్తులను తీసుకోవడం జరిగిందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. తొలి ఏడాది బడ్జెట్లోనే భారీ మొత్తంలో రూ. 47,167 కోట్ల నిధులు కేటాయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల్లోనే ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతోపాటు గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేశామన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. మార్చి 11న రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ క్షేత్రం భద్రాచలం నుంచి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి ఇంటి స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించి సొంతింటి నెరవేర్చనుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసోపేత నిర్ణయం తీసుకుంది. ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణాలను మాఫీ చేసి ఏకంగా 32.50 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశామన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర నిత్యాన్నసత్రానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. రైతులకు పంట బీమా వంటి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, గండి నారాయణ, తర్రే లింగం, కేశిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, సనుగుల గంగాధర్, ఎర్రం రాజలింగం తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి

**- మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి - ప్రతి పట్టభద్రుడు డిసెంబర్ 09 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలి**

**- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు...గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరు ద్యోగ సమస్యను రూపుమాపుతానని.. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల



గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని.. వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని.. వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నా రు.. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యో గుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

**- డిసెంబర్ 09లోపు ఓటును నమోదు చేసుకోవాలి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ డిసెంబర్ 09వరకే ఉందని .కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం 924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాఫ్ చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు. .పట్టభ్ర దుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు. అని పేర్కొన్నారు.

# పుష్ప-2 సినిమా రిలీజ్ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాలో పుష్ప-2 సినిమా రిలీజ్ కు అల్లు అర్జున్ జిల్లా అధ్యక్షులు అంజి యాదవ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా మమత థియేటర్లో కేక్ కట్ చేసి అభిమా నుల ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. సినిమా బాక్స్ పీస్ రికార్డ్ కావాలని అన్ని చిత్రాల కెల్లా ఈ చిత్రం రికార్డ్ కలెక్షన్ జరగాలని చిత్రం యువతకు ప్రజలకు మంచి సందేశం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ జిల్లా అధ్యక్షులు తమ్మునవేణి అంజి యాదవ్, పొట్ట శ్రీనివాస్ యాదవ్ తాళ్ల పెల్లి కిరణ్ గౌడ్ గుంటి మధుకర్ నిస్సార్ లక్ష్మణరావు సుమన్ సందీప్ అల్లు అర్జున్ జిల్లా ఫ్యాన్స్ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా రోడ్డుపై బైఠాయించిన నాయకులు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రం లో హైవే రోడ్డుపై బిఆర్ఎస్ నేతలు ధర్నాకు దిగారు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయినటువంటి పాడి కౌశిక్ రెడ్డిని, హరీష్ రావు లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కక్ష సాధింపు చేస్తుందని సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,పాశం అశోక్ రెడ్డి,ఉల్లెంగుల ఏకానందం, నాయకులు నేదునూరి గంగరాజాం, పొన్నాల సంపత్, మాతంగి లక్ష్మణ్,శివకృష్ణ , గూడ తిరుపతి, అశోక్, బొబ్బిలి అఖిల్, గూడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# భాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన గాలిపెల్లి భక్కయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు



5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే చొప్పదండి పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన పందిళ్ళ రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగన్న, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, పెద్ది రాజేందర్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు

**- ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం ఆయన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన రాహుల్ ను అభినందించారు. నియోజకవర్గం నుండి యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 28 మంది అభ్యర్థులు పోటీ పడగా చల్లూరి రాహుల్ భారీ మెజార్టీతో గెలిచాడని, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతికి ఈ ఎన్నిక నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్, మండల మాజీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నాం

## - రాబోయే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

## - ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధితో ముందుకు వెళతామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలను నగరంలోని కళాభారతిలో గురువారం సాయంత్రం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఏడాదిలోనే 50 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తి చేశామని, ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మందికి ఇండ్లను మంజూరు చేయబోతున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రతి పథకం పూర్తిస్థాయిలో అమలు చేయడంలో జిల్లా అధికారుల సమన్వయాన్ని అభినందించారు. ఈ విజయోత్సవాల్లో ప్రజలంతా భాగస్వామి కావాలని కోరారు. ప్రజా పాలనపై తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన "జయ జయహే ప్రజా పాలన" నృత్య నాటకం ఎంతగానో ఆకట్టుకుంది. 40 మంది కళాకారులు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేసే నృత్య నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన గేయాలు, నృత్య ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, సమైక్య సంఘాల సభ్యులు, కళాకారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఉప్పరి విశాల్ ఘనవిజయం

**సూర్య కరీంనగర్ టౌన్**

యూత్ కాంగ్రెస్ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఉప్పరి విశాల్ 737 ఓట్లతో ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. ఇటీవలే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరగగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించారు. మమ్మురంగా ప్రచారం చేసినప్పటికీ హోరాహోరీగా జరిగిన యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్ష ఎన్నికల్లో దాదాపు 210 భారీ ఓట్ల ఆదిత్యంతో ఉప్పరి విశాల్ అధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. బుధవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలను యూత్ కాంగ్రెస్ అఫీషియల్ వెబ్సైట్లో విడుదల చేసింది. కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా



నూతనంగా ఎన్నికైన ఉప్పరి విశాల్, నేరేళ్ల మాజీ ఎమ్మెల్యే దివంగత ఉప్పరి సాంబయ్య మనవడు, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఉప్పరి రవి కుమారుడు కావడం విశేషం. ఈ సందర్భంగా ఉప్పరి విశాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం పేరుతో గడచిన రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం కేటాయించనని విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 57 వేల ఉద్యోగాలను ఒకే సంవత్సరంలో భర్తీ చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ ఘనత అని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ ను కార్పొరేషన్ లో పూర్తిస్థాయిలో బలోపేతం చేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు అన్ని డివిజన్లలో యూత్ కాంగ్రెస్ సైనికులను తయారుచేసి ఈ సమయం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ స్థాయి నాయకులందరికీ యూత్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తనకు ఓటేసిన ప్రతి ఒక్క యువతకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం ప్రత్యేకమైన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని ఇది దేశంలో యువత కోసం సువర్ణ అక్షరాలతో లిఖించదగబడిన కార్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తామని యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# సింగరేణి అథ్లెటిక్స్ కంపెనీ లెవెల్ పోటీలకు సన్నాహాలు

## -ఈ నెల 10,11 వ తేదీలలో...ఆర్జీ-3 స్టేడియంలో

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కంపెనీ లెవెల్ పోటీలు ఈనెల 10 11 వ తేదీ లలో ఆర్జీ-3 డివిజన్ సెంటనరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడి యం లో నిర్వహించనున్నారు. కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్ పోటీలు ఇక్కడ జరగనున్నాయి. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెం, 4%ఇ%400 మీటర్లు, 4%ఇ%100మీటర్లు(4 గురు) రిలే రన్నింగ్,జావలిన్ త్రో, షాట్ పుట్, డిస్క్ త్రో, హేమర్ త్రో, 3000 మీటర్ల సైకిలింగ్ (మెన్), స్విమ్మింగ్ లో బట్టర్ ఫ్లై స్విమ్మింగ్, ఫ్రీ స్టై స్విమ్మింగ్, బ్యాక్ స్ట్రోక్ స్విమ్మింగ్, బ్రెస్ట్ స్ట్రోక్ స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్, ఆర్చరీ (విలువిద్య), పోల్ వాల్ట్ జంప్, హాయ్ జంప్ ట్రిపుల్ జంపు తదితర పోటీలు నిర్వహిస్తారు. కాగా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ.పీ.ఎస్.%డ%జీ.ఏ) ప్రెసిడెంట్,ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్,ఎస్ఓటు జీ.ఎం గుంజపడుగు.రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్, ఆర్జీ-3 డివిజన్ అధికార ప్రతినిధి బి.సుదర్శనం, హానరేబుల్ సెక్రటరీ, డీవైపీఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స. శ్రీనివాస్, కో ఆర్డినేటర్ కె.వి. నర్సింహారెడ్డిలు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీల సంబంధించి పనులు సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి.

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ రాస్తా రోకో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ,హుజురాబాద్ శాసన సభ్యులు కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ కరీంనగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం చౌరస్తా లో రాస్తా రోకో చేస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శాసనసభ్యులు గంగుల కమలాకర్, మాజీ చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మేచినేని పవన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్,బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య బైటాయింపు

## - తన భర్తను తనకు అప్పగించాలంటూ వేడుకోలు

## - శిరీషకు మద్దతుగా నిలిచిన మహిళలు

**సూర్య సైదాపూర్**



తన భర్తను తనకు అప్పగించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటూ భర్త ఇంటి ముందు భార్య బైటాయించిన ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కట్ల శిరీషను సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ అనే యువకుడు ప్రేమించి వెంటపడి వివాహం చేసుకున్నారు. వివాహం అయినప్పటినుండి శిరీషను అదనపు వరకట్నం తీసుకురావాలంటూ భర్త శ్రీనివాస్,అత్తమామలు,బంధువులు తీవ్ర ఒత్తిడి తేవడం ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. తాను కట్నం తేకపోవడం వల్లే తన భర్తను మరో అమ్మాయికి ఇచ్చి వివాహం చేశారని మహిళ రోధించారు. తన భర్త ఎక్కడున్న తీసుకువచ్చి తనకు అప్పగించి న్యాయం చేయాలని,తన భర్తను తనకు అప్పగించేంతవరకు తాను ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని భీష్మించుకొని ఇంటి ముందు బైటాయించారు. ఇంటి ముందు బైటాయించిన శిరీషకు పెద్ద ఎత్తున మహిళలు వచ్చి సంఘీభావం పలికారు. తన భర్తకు మరో యువతిని ఇచ్చి వివాహం చేసి తన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని శిరీష ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు న్యాయంజరిగేలా అధికారులు పోలీసులు న్యాయం చేయాలని బాధిత మహిళా శిరీష కోరుతున్నారు. తనకు జరిగిన అన్యాయం మరొక యువతికి జరగవద్దని వారు వేడుకున్నారు.

# మదర్ థెరిస్సా సేవ రత్న అవార్డు అందుకున్న గాలిపెల్లి కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**



అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ లో ఉండే బ్లెస్డ్ బ్రెయిన్ అనాధాశ్రమంలో మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవా మూర్తులను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది. అందులో భాగంగా కరీంనగర్ కు చెందిన గాలిపెల్లి కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి గాలిపెల్లి కుమార్ గారికి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి , 'కాస్ అధ్యక్షులు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి,చిత్తా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మదర్ థెరిస్సా సేవా రత్న" అవార్డు,శాలువ, మెడల్ తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మాకు వచ్చిన ఈ అవార్డు ను నా సభ్యులకు, కు సహకరిస్తున్న దాతలకు అంకితం ఇస్తున్నాము అని తెలియచేశారు.

# S.U పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచిత పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా, NSS ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న ధనపురి సాగర్ తయారుచేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ నోట్స్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, సులభంగా అర్థం చేసుకొని పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించుంటకు దోహదం చేస్తుందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి మొదటి సంవత్సరం పరీక్షలు మొదలు అవుతున్నాయి వారి కోసం తను తయారు చేసిన ఈ నోట్స్ ను ఉచితంగా మా హమ్ స్వచ్ఛంద సంస్థ ద్వార అందజేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే దూర ప్రాంత విద్యార్థులు ఈ నోట్స్ ను ఉచితంగా పొందాలంటే 8885549467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి పీడిఫ్ రూపంలో పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ ను కళాశాల కరస్పాండెంట్ వి. ఆగంరావు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏ ఓ. బి.శ్రావణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎండీ. అలీఖాన్, పి.సి. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఆకాంక్షకు అనుగుణంగా పాలన

- ఏ ఒక్క పేదవాడికి ఎట్టి పరిస్థితుల్లో నష్టం జరగదు
- త్వరలో రామగుండం ప్రజలు మార్పును చూడబోతున్నారు
- శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని



రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన సాగించడం జరుగుతుందని, ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా తన లక్ష్యం ప్రజలకు రక్షకుడిగా ఉండడంతో పాటు పూర్వవైభవం, మార్పు తీసుకురావడమేనని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తేల్చి చెప్పారు. ఈ మేరకు గురువారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా రైతులకు జరిగిన లాభం ఏమీ లేదని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పనికి రాకుండా పోయాయని, రివర్స్ పంపింగ్ ద్వారా రామగుండం పారిశ్రామిక ప్రాంతం ముంపుకు గురైందని అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు వినియోగించకుండా రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి చరిత్ర సృష్టించడం జరిగిందని, ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించడం ద్వారా ఒక్కో రైతుకు దాదాపు లక్ష రూపాయల నుంచి రూ.8.70 లక్షల బోనస్ వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రధానమైన నిరుద్యోగ సమస్య పరిష్కారం, రైతాంగానికి అండగా నిలవడం, మహిళలను ప్రగతి పథంలో నడిపించడమే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. ఏడాదిలోపు 55,143 ఉద్యోగ నియామకాలు పూర్తిచేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లాకు దాదాపు రూ.1035 కోట్ల వివిధ అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. ఒక్కరోజులో ఎవరూ అద్భుతాలు సృష్టించరని, ప్రజలు ఇచ్చిన అవకాశం మేరకు సంక్షేమం, అభివృద్ధి రెండింటిపైనా దృష్టి సారించి ముందుకు సాగుతున్నట్లు వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు నీరు అందించడం జరుగుతుందని, పాలకుర్తి లిఫ్ట్ కు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, ఇది పూర్తయితే 15 వేల ఎకరాల ఆయకట్టకు నీరు అందుతుందని చెప్పారు. బండల వాగు ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనులు పది రోజుల్లో పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని, 19 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో దాదాపు రూ.60 కోట్ల వ్యయంతో అంతర్గాం లో ఫ్లై ఓవర్ బ్రిడ్జితో పాటు ఇతర రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర కు తెలిపారు. అంతేకాకుండా రూ.100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంతర్గాం లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ వైద్య కాళాశాలకు అనుబంధంగా రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల బిల్డింగు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో రూ.15 కోట్ల వ్యయంతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పనులు పది రోజుల్లో ప్రారంభమవుతాయని, సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాల నుండి ఫైవింక్లయిన్ వరకు ఫోర్ లైన్ రోడ్, మంథని నుండి జిడికె-11వ ఇంక్లయిన్ వరకు గతంలో మాదిరిగా ఫోర్ వీలర్స్ వెళ్లేందుకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నట్లు వివరించారు. మూడు నెలల ముందే రామగుండంలో ఎయిర్ పోర్ట్ కావాలని ముఖ్యమంత్రిని కోరిన సందర్భంలో ఒకటి కాదు నాలుగు ఎయిర్ పోర్ట్ లను కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని, ఇందులో భాగంగా త్వరలో రామగుండం ప్రాంతానికి ఎయిర్ పోర్ట్ రాబోతున్నట్లు రాజ్ ఠాకూర్ తెలిపారు. త్వరలోనే రామగుండం పవర్ ప్లాంట్ కు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జరుపుకోబోతున్నామని, ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని నమ్మవద్దని కోరారు. త్వరలోనే రామగుండం నియోజకవర్గ ప్రజలు మార్పును చూడబోతున్నారని, ఏ ఒక్క పేదవాడికి కూడా తన పాలనలో అన్యాయం జరగదనే వాస్తవ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ వీడియో సమావేశంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు కొలిపాక సుజాత, ఖాజ సన ఫక్రుద్దీన్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, ఎండి.ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, జి.తిరుపతి, దీటీ బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి, బొమ్మక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి గ్రంధాలయంను పరిశీలించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్

- పబ్లిక్ రీడింగ్ రూమ్ కావాల్సిన ఫర్నిచర్, బుక్స్ ఏర్పాటు చేస్తా అని హామీ

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయమును పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకపఠన అభ్యర్థులకు అందుబాటులో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పాటి దినకర్, మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్, మాజీ ఉప సర్పంచ్ బోయిని రవి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, గ్రంధాలయ సెక్రటరీ కాముఠము మల్లయ్య, గ్రంధాలయ సహాయకులు సాయి, గ్రామస్తులు సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివిలో పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

సూర్య బీర్పూర్

బీర్పూర్ మండలంలోని తుంగూరు కేజిబివి పాఠశాలలో ఖాళీ గా ఉన్న పోస్టులు భర్తీ చేయనున్నట్టు ఎంఈవో సిరుప నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అకౌంటెంట్ పోస్టుకు బికాం కంప్యూటర్స్ చదివి ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్ తో పాటు ఏ ఎన్ ఎం శిక్షణ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఒక అటెండర్, ఒక డే వాచ్ మెన్, ఒక నైట్ వాచ్ మెన్, ఒక హెడ్ కుక్ కు ఎస్సెస్సి చదివి ఉండాలని వివరించారు. ఒక అసిస్టెంట్ కుక్, ఒక స్వీపర్ కంస్కావెంజర్‌కు 7 వ తరగతి చదివి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 6 నుండి 9 వ తేదీ సాయంత్రం 4.30 వరకు ఎంఆర్సి కార్యాలయంలో అర్హత గల సర్టిఫికెట్లను సమర్పించాలని, స్థానికులకు ప్రాదాన్యత ఉంటుందన్నారు.

## ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని వినతి

సూర్య గంగాధర

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలను వెంటనే నెరవేర్చాలని గంగాధర మండల తహసిల్దార్‌కు బిజెపి ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 420 మాటలతో అర్థం కాని 66 వాగ్దానాలతో 6 గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను సబ్బండ వర్గాలను కర్షక కార్మిక రైతు విద్యార్తులను, యువకులను మోసం చేసిందన్నారు హామీలు నెరవేర్చని పక్షంలో ఆందోళనలు చెప్పాడుతామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినేసాగర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, యువమోర్చా జిల్లా కార్యదర్శి గుండారపు సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు బొమ్మకంటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్,రేండ్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు సుద్దాల రవీందర్ రెడ్డి,పెంచాల రాములు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల మనోహర్ పటేల్, ఎంపిటిసి బిజెపి సీనియర్ నాయకులు బాపు లచ్చయ్య గారు.మాజీ ఉప సర్పంచ్ గాలి పెల్లి శ్రీనివాస్,కోల శ్రీనివాస్ దళిత మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్ యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, మండల కిసాన్ మోర్చా నాయకులు కట్ల శ్రీనివాస్, దేశెట్టి రవి, శ్రీనివాస్, శ్రీకాంత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శనిగారపు తిరుపతి

సూర్య మల్యాల



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మల్యాల కేంద్రానికి చెందిన శనిగారపు తిరుపతి గెలుపొందారు. ఇటీవల ఆన్లైన్‌లో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఫలితాల్లో అయన 1260 ఓట్లతో గెలుపొందారు తనకు ఓటు వేసి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీఅభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు అధ్యక్షుడు తిరుపతిను పలువురు అభినందించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంకు ఘన సన్మానం

సూర్య వేములవాడ



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి మహాలక్ష్మి వీధికి చెందిన ముదిరాజ్ కులస్తులు కొలకని రాజు ఆధ్వర్యంలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించినటువంటి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.రైతుల సమస్యల పరిష్కారంకు బాధ్యతగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సబ్సిడీని వారికి అందే విధంగా చూస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని, రైతుని రాజు చేయడమే ప్రభుత్వధ్యేయమన్నారు. అనంతరం తమకు ఆత్మీయ సన్మానం చేసిన మహాలక్ష్మి వీధి ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, దైత కుమార్, సాబీర్, గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, పరశురాం, ముదిరాజ్ కులస్తులు తదితరులు ఉన్నారు.

## రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జలంధర్ రెడ్డి

సూర్య, రాయికల్



రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇటిక్యాల గ్రామానికి చెందిన ఏలేటి జలంధర్ రెడ్డి 526 ఓట్లతో ఎన్నికయ్యారు. సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల ఫలితాలు బుధవారం రోజున సాయంత్రం విడుదల కాగా రాయికల్ మండల అధ్యక్షులుగా ఏలేటి జలంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా అబ్దుల్ మసూద్,జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్, మండల జనరల్ సెక్రటరీగా మహేష్,సుధాకర్, ప్రవళిక,జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా రాకేష్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీగా మహమ్మద్ షాకీర్,బొడ్డు గంగాధర్, అసెంబ్లీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా భాపుర రాజీవ్,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బోధసు జలపతిలు ఎన్నికయారు. కాగా వీరుని మండల కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

## డాక్టర్ పేట భాస్కర్‌ను సన్మానించిన జనసేన పార్టీ జగిత్యాల ఇంచార్జీ బెక్కెం జనార్దన్

సూర్య- కోరుట్ల



తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు జగిత్యాల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ బెక్కెం జనార్దన్ తెలిపారు. గురువారం కోరుట్ల పట్టణంలోని జేఏసీ కార్మిక విభాగం కార్యాలయంలో పేట భాస్కర్‌ను కలిసి పలు అంశాలపై మాట్లాడారు.ఆయనకు ఈమధ్య జరిగిన యాక్సిడెంట్, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు జాగర్ల రాజయ్య, నక్క శంకర్, రణధీర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## డిఈవోకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన కార్యవర్గం సన్మానం

సూర్య జగిత్యాల




రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లాశాఖ నూతన కార్యవర్గం డిఈవో కేలోతు రాము నాయక్‌ను జగిత్యాలలోని డిఈవో కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికకాబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులందరికి చదవటం రాయటం వచ్చేవిదంగా కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ, అద్యక్షులు నరెందర్, ఉపాధ్యక్షులు జయలలిత, సహీయొద్దీన్, హమీదుల్లా, గంగన్న, శ్రీధర్, ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు సుగుణకళ, ముజకిర్ పాషా, శ్రీధర్, సంపత్, నారాయణ, రంగు రాజేశం, కోశాధికారి సత్యం రెడ్డి, రాష్ట్ర ప్రతినిధి సంపత్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలంలో శతాబ్దపు దోపిడీ చేసిన బిఆర్ఎస్

## - కేటీఆర్, హరీష్ రావులపై మండిపడ్డ కేకే మహేందర్ రెడ్డి
## - బిఆర్ఎస్ అంటేనే దోచుకోవడం దాచుకోవడం
## - కూటికి గతి లేనివాళ్లు కోటీశ్వర్లు ఎలా అయ్యారు
## - కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవాలను జీర్ణించుకోలేకపోతున్నారు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



బిఆర్ఎస్ నేతృత్వంలో దశాబ్ద కాలంలో శతాబ్దానికి సరిపడా దోపిడీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన పగ్గాలు చేపట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలను చూసి కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేకపో తున్నారని విమర్శించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూటికి గతి లేని వాళ్ళు పదేళ్లలో కోటీశ్వరులుగా ఎలా మారాలో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులతో పాటు వారి బంధువులకు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వందల ఎకరాల ఫామ్ హౌస్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దోపిడీకి అలవాటు పడ్డారని, తాము అధికారం లోకి వచ్చాక దోపిడిని అడ్డుకుంటే మతిస్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఆర్థికంగా ధ్వంసమైన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పునర్నిర్మిస్తున్నామని కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల కమిషన్లకు ఆశపడి కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించారని, ప్రాజెక్టు సమయంలో పర్యావరణ హెచ్చరికలను సైతం పక్కన పెట్టారన్నారు. అందువల్లనే గోదావరి బేసిన్ లో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. కెసిఆర్ కట్టిన మేడిగడ్డ,అన్నారం ప్రాజెక్టులను ఉపయోగించకుండానే తెలంగాణను సస్య శ్యామలం చేశామని, 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించి దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని రైతులు అగ్రగామిగా నిలపారని గుర్తు చేశారు. పేదలకు ఇళ్లను నిర్మించేందుకు కాలయాపన చేసి అర్హులకు ఇల్లు నిర్మించలేదన్న కేకే, తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి 3500 ఇళ్లను ప్రతి సంవత్సరం కేటాయించను న్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరికి ఇళ్లను ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభు త్వం తీసుకుంటుందని ఆయన అన్నారు. గతంలో కేటీఆర్ నిర్లక్ష్యం చేసిన మిడ్ మానేరు బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా 4500 ఇళ్లను కేటాయించామని, రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి సీఎం 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఆయన అన్నారు. తన హయాంలో కేటీఆర్ చేశానన్న అభివృద్ధి సిరిసిల్లలో ఎక్కడా కనిపించ దం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన నైన్త్ ప్యాకేజీని పూర్తి చేయక పోవడం కేటీఆర్ అసమర్థత అని ఆరోపించారు. ధరణి పేరుపై అవకతవకలకు పాల్పడ్డారని, సర్పంచు లకు బిల్లులను ఎగ్గొట్టారని, మూసి ప్రక్షాళనను అడ్డుకుంటున్నారని బిఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని అడ్డుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చు కొని రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారా యణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెప్ప దండి ప్రకాష్, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తెర దేవదాస్, ఎల్లే లక్ష్మీనారాయణ,ఎండి కాజా, కోడం అమర్, పిట్టల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బోడు గం జలపతి రెడ్డి గుండె పోటుతో మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను కరీంన గర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పరామర్శిం చారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ తురగ రాజారెడ్డి,నాయకులు బాపురపు నర్సయ్య,ఎద్దండి భూమ రెడ్డి, లింగారెడ్డి, దివాకర్ రెడ్డి,షకీర్,మున్ను,కడకుంట్ల నరేష్, ఇంతియాజ్, తలారి రాజేష్, చింతలపల్లి గంగారెడ్డి,గుండేటి ఆనందం, మసూద్, అశోక్, నాగరాజు, రాజీవ్,శివ, రాజేష్,సంతోష్,హరీష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల సంరక్షణపై తేజస్ ఫౌండేషన్ ద్వారా అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో గురువారం తేజస్ ఫౌండేషన్ ద్వారా బాలల హక్కుల సంరక్షణపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా విద్యార్థులకు సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ పైన,బాలల హక్కుల పరిరక్షణ కొరకై ప్రభుత్వ హెల్ప్ లైన్ నెంబర్లు 1098, పోలీసు హెల్ప్ లైన్ నెంబర్ 100, సఖి వన్ స్టాప్ సెంటర్ 181, వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ నంబరు 14567, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ఎలక్ట్రానిక్ వేస్టేజ్ పైన పిల్లలకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. వాతావరణాన్ని కాపాడుకునేటు వంటి అంశాల పైన,మత్తు పదార్థాలపై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేజస్ ఫౌండేషన్ నిర్వాహకులు అటుకుల శ్రీనివాస్,హై స్కూల్ హెచ్ఎం శేషాచలపతి, ఉపాధ్యాయులు ఆత్మ చరణ్, దుబ్బయ్య, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేయాలి

**- మండల వ్యవసాయ అధికారి కే చంద్ర దీపక్**

**సూర్య మల్యాల**



సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేయాలని మండల వ్యవ సాయ అధికారి కే చంద్ర దీపక్ అన్నారు గురువారం ప్రపంచ మృత్తిక దినోత్సవం భాగంగా మండలంలోని మల్యాల మానాల తాటిపల్లి నూకపల్లి గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కే చంద్ర దీపక్ మాట్లాడుతూ రైతులకు నేల యొక్క ప్రాముఖ్యత, భూసారం కాపాడుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. భూసా రాన్ని పెంపొందించడానికి పచ్చి ఎరువులు అయిన జనుము, జీలుగా లు పెంచి భూమిలో కలియధున్నలని. పశువులు, కోళ్లు వానపాముల ఎరువు లను భూమిలో చల్లాలని అన్నారు జీవన ఎరువులు అయిన త్రైకోడర్మ విరిడి, సుడోమొనస్, భాస్వరం కరిగించే బ్యాక్టీరియా లను వాడాలని తెలుపడం జరిగింది. అలాగే ప్రతి రైతు మట్టి నమూనాను పరీక్ష చేసుకుని పంటలకు సిఫారసు చేసిన విధంగా రసాయనిక ఎరువులను వాడాలని అన్నారుఈ కార్యక్రమంలో ఏఈఓలు మంజుల, కారుణ్య, k.శ్రీనివాస్, E శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేష్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన పంజాల మహేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. యూత్ కాంగ్రెస్ లో చురుకుగా పాల్గొంటున్న మహేష్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోటీ చేయగా విజయం సాధించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను పంజాల మహేష్ కలిశారు. ఈ సందర్భంగా మహేష్ ను అభినందించారు. మహేష్ ఎంపిక పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## జీడీకే-7 ఎల్ఇపి గనిని సందర్శించిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని జీడీకే 7 ఎల్ఇపి గనిని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహ మ్మద్ యుసూఫ్ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యతో కలిసి గనిలో జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారు అధికారులతో సమావేశమై కంపెనీ నుండి వారికి రావలసిన బెనిఫిట్స్‌ను త్వరగా అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, అఫిషియేటింగ్ మేనేజర్ చంద్ర కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సిడి, ఆయుష్మాన్ భారత్‌లపై వైద్యులకు శిక్షణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ ఎం. వసం త రావు సూచన మేర కు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులకు, స్టాఫ్ నర్స్‌లకు ఎన్ సిడి,ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో రక్త పోటు, మధుమేహ ము, గుండె సంబంధిత వ్యాధులు,గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మొదలగు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అత్యవసర చికిత్స అందించాల్సింది గా సూచిస్తూ, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ వ్యాధిగ్రస్తుల వివరాలు ఐడి కార్డులో నమోదు చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్. రజిత,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ సంపత్ కుమార్,డీడియం కార్తీక్,హెచ్ఇ బాలయ్యలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



యూత్ కాంగ్రెస్ ఎలక్ష న్లలో గెలుపొందిన వారిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎలేటి జలంధర్,ఉపాధ్యక్షులుగా జక్కుల సాగర్,పోతు ప్రవళిక,అబ్దుల్ మసూద్,గుమ్మడి సంతోష్,ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం మహేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షాకీర్, బొడ్డు గంగాధర్, వైస్ ప్రెసిడెంట్‌గా రాకేష్ నాయక్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బోదాసు జలపతి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాపురపు రాజీవ్ ఎంపికగా వారిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించి సన్మానించరు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని ప్రభుత్వం నుంచి అందించే ఫలాలను ప్రజలకు చేరవేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారు నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజ రెడ్డి,గుర్రం మహేందర్ గౌడ్, అత్తిని గంగారెడ్డి,కొయ్యడి మహిపాల్ రెడ్డి, తలారి రాజేష్ పాల్గొని ఎన్నికైన సభ్యులను అభినందించారు.

# గ్యారెంటీల పేరుతో గారడి చేస్తున్న కాంగ్రెస్

## - ఏం సాధించారని విజయోత్సవాలు...?- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ది అభయ హస్తం కాదని, భస్మాసుర హస్తమని, అధికారంలోకి వచ్చి ఏం సాధించారని విజయోత్సవాలు, గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ గారడి చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ లో ర్యాలీ నిర్వహించింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజా పాలన ఫెయిలయిందని అన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు, సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా....? 80 వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా....? 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకా అని ప్రశ్నించారు. ఆడ బిడ్డలకు రూ.2500 ఇవ్వనందుకా, నిరుద్యోగులకు భృతి రూ. 4016 ఇవ్వనందుకా, రైతు భరోసా ఎగ్గొట్టినందుకా, రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకా, పేదలకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వనందుకా అని అన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి... రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను నిలువునా మోసం చేసిందని అన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి కొంత మందికే రుణమాఫీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో - కన్వీనర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, శోభన్ బాబు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, గంగిశెట్టి రాజు, జీడి మల్లేష్, సంపెల్లి సంపత్ రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, వినయ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహలను సందర్శిస్తే ప్రభుత్వానికి భయమెందుకు..?

## - విద్యార్థుల సమస్యల పరిష్కరించే దాక వీడేది లేదు
## - బిఆర్ఎస్వి గురుకుల బాట
## - జిల్లా ఇంచార్జ్, బిఆర్ఎస్వీ వెంగళ శ్రీకాంత్ గౌడ్

**సూర్య గంభీరావుపేట**



వైఫల్యాలను ఎండగట్టెందుకు వసతి గృహలను సందర్శిస్తే ప్రభుత్వానికి భయమెందుకు..?అని బిఆర్ఎస్వి గురుకుల బాట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్, బిఆర్ఎస్వి వెంగళ శ్రీకాంత్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, నర్మాల గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పాటు కళాశాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్వీ నాయకులను గురుకుల పాఠశాల సిబ్బంది అడ్డుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు..కొంత మంది విద్యార్థులకు ఆరు నెలలు గడుస్తున్నా కూడా పాఠ్యపుస్తకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో స్ట్రీట్ లైట్స్, సీసీ కెమెరాలు లేని పరిస్థితి నెలకొంది.. కోతుల బెడదు ద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అన్ని గురుకుల పాఠశాలలా వద్ద సిబ్బందిని పెట్టి లోపలికి వెళ్లకుండా సమస్యలను తెలుసుకోకుండా అడ్డుపడుతున్నారు. ముఖ్యంగా పిల్లలకు షూస్ లేవు..విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేని దుర్భరమైన పరిస్థితి ఉంది. విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ & ఆపరేటర్లు లేక ఇక్కట్లు పడుతున్నారు.చలికాలం దుప్పట్లు కూడా లేవు..పలు పాఠశాలల వద్ద డ్రైనేజీ మురికి కుంట ఉండడంతో దుర్వాసన దోమల బెడద ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.అనంతరం జిల్లా ఇన్చార్జ్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేసే వరకు మా పోరాటం ఆపేది లేదన్నారు.ఎన్ని అడ్డంకులు చేసినా భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చారించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గురుకుల బాట సిరిసిల్ల జిల్లా ఇంచార్జి వెంగళ శ్రీకాంత్ గౌడ్ మండల బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతి పటేల్, సోషల్ మీడియా నాయకులు దోశల శంకర్, బిఆర్ఎస్వి నాయకులు భూస అరవింద్, గంగిశెట్టి మనోజ్, దుర్శెటి ప్రేమ్ చారీ, వెంకట సాయి, కాసార్ల అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అబద్ధాలు

**సూర్య - మానకొండూర్**



కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో ఆరు అబద్ధాలు 66 మోసాలతో తెలంగాణ ప్రజలు మోసం చేసిందని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. 06 అబద్ధాలు, 66 మోసలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలకు నిరసనగా, 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ వైఫల్యాలపై, బిజెపి పోరు బాట కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాల పై బిజెపి పోరు బాట కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఆరు అబద్ధాలు 66 మోసాలతోని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలను నమ్మించడానికి దేవుడు పై ఒట్లు వేస్తున్నారని చెప్పారు, దానికి సంకేతం గానే సీఎం పర్యటనకు ముందు పెద్దపల్లిలో భూకంపం వచ్చిందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఏమైందన్నారు.రుణమాఫీ ఇప్పటివరకు కొంతమంది రైతులకే జరిగిందని, కాంగ్రెస్ పాలన ఏడాది కావస్తున్న రైతు భరోసా ఎక్కడ అని కృష్ణారెడ్డి ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,సొల్లు అజయ్ వర్మ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్, కంది రాజిరెడ్డి, నాయకులు కోట శ్రావణ్ రెడ్డి, నందగిరి బలరాం,రమేష్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెడికల్ చెకప్

**సూర్య వేములవాడ**



రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్కె)లో భాగంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మెడికల్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి, పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే కార్యక్రమాలలో రెండు రోజుల ప్రోగ్రాంలో భాగంగా మెడికల్ చెకప్‌ని నిర్వహించినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆర్ శేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లహరిక, డాక్టర్ పావనిలు, హాస్పటల్ సిబ్బంది ఎండి గౌస్, సౌజన్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి అంజయ్య, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంటా గ్రామ మాజీ ఉప సర్పంచ్ సాయిబుగారి సిద్ధా గౌడ్, పెద్ద మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, నాయకులు బైండ్ల మురళి, జీవన్, భాగ్య నాయకులు పాల్గొన్నారు

## వివాహ శుభకార్యానికి హాజరైన సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఈసన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద శ్రీశైలం కుమారుడు మంద నవీన్ వివాహం గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి గుడిసె రాములు హాజరై నూతన వధూవధులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గుడిసె రాములు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద రాములు, సత్య గౌడ్, కురుమ యాదగిరి, ఆంజనేయులు పార్టీ నాయకులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జంగం ప్రభు,దండు పోషన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాది సతీష్‌ను పరామర్శించిన మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి లు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన న్యాయవాది సతీష్ కుమార్ తండ్రి పురుషోత్తం రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్ నాగిరెడ్డిపేటమాజీ జడ్పిటిసి జగ్గి జయరాజ్ లు గురువారం హైదరాబాద్ లోని అడ్వకేట్ సతీష్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com



# ప్రజా పాలన అంటే అరెస్టులేనా..తోట ఆగయ్య

**సూర్య సిరిసిల్ల టౌన్**



పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కూతలు కూస్తున్నారని,అసలు అభివృద్ధి జరగలేదని ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో లేరని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోటగయ్య,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి అన్నారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడు తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్లలో డబుల్ బెడ్ రూమ్ లే పంపిణీ చేయలేదని ఆరోపణ చేయడం సరికాదని మండపల్లి,పెద్దూరు,రాగుడు, శాంతినగర్ లో నిర్మించిన బెడ్రూంలను చూసి రావాలని గుర్తు చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకం గా నిరుపేదలకు పంపిణీ చేశామని శాంతినగర్ లో ఉన్న 200 ఇండ్లలో 100 ఇండ్లు ఎస్సీలకు పోగా మరో 100 ఇతరులకు కేటాయిస్తే పోలీసులతో దౌర్జన్యంక బయటకు గెంటించారని గుర్తు చేశారు. ఫోన్ టాంపరింగ్ జరుగుతుందని పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అతనిపై స్థానిక ఎస్సై దురుసుగా ప్రవర్తించిన తీరును అడిగేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. ప్రజా పాలన అంటే అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు.ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఎప్పుడు పోతుందని ప్రజలంతా ఎదురుచూస్తు న్నారని అన్నారు.ఇచ్చిన ఆరు హామీలను పక్కనపెట్టి కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు లను తిట్టడమే లక్ష్యంగా సభలు,సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహించుకుంటుందని అన్నారు.అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉత్సవాలు చేసుకుంటు న్నారని ప్రజలు ఎవరు ఉత్సవాలకు రావడంలేదని గుర్తు చేశారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్,సెస్ డైరెక్టర్ దారుణ లక్ష్మీనారాయణ,రాఘవరెడ్డి,కుంభాల మల్లారెడ్డి, ఎల్లయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ పట్ల నియోజకవర్గ నాయకుల ఆగ్రహం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి వెంటనే ఎమ్మెల్యేను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### వీణవంక లో....

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు బస్టాండ్ వద్దకు చేరుకొని ఆందోళనకారులను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, మాజీ సింగరేణి అధ్యక్షులు మాడ సాధవ రెడ్డి, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, స్వామి, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, తాళ్లపల్లి మహేష్, యాసీన్, మధు, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం.

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

గురువరం రోజన శ్రీవాణి పాఠశాల ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన రామగిరి మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ ఆవరణలో గోదావరిఖనికి చెందిన దంత వైద్యశాల శ్రీకాంత్ డెంటల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4. గంటల వరకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో కాలని పరిసర ప్రాంత పజలు వచ్చి దంత పరీక్షలు చేయించుకోవడం జరిగింది తల్లి దండ్రులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది వెద బృందం సునిల్ , మోహన్ , వెంకటేష్, డా. రేణుక, డా. సించందన , డా. ప్రహర్ష , సంధ్యలు పిల్లలకు , తల్లి దండ్రులకు పరీక్షలు చేసి సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విన్సిపాల్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్ , పిన్సిపాల్ జి.మానస , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు , పిల్లలు పాల్గొన్నారు.






## విద్యార్థులకు మెడికల్ చెకప్

**సూర్య వేములవాడ**

రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్కె)లో భాగంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మెడికల్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగావిద్యార్థినీ విద్యార్థుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి, పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే కార్యక్రమాలలో రెండు రోజుల ప్రోగ్రాంలో భాగంగా మెడికల్ చెకప్ ని నిర్వహించినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆర్ శేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లహరిక, డాక్టర్ పావనిలు, హాస్పటల్ సిబ్బంది ఎండి గౌస్, సౌజన్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి అంజయ్య, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం ఆవరణలో ఈ నెల 7న నిర్వహించనున్న దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు లేదా అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలన్నారు. ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బంధు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, నిధులు పెంచుతూ బీసీ బంధు అమలు చేయాలని కోరారు. దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ విజయవంతానికి విద్యావంతులు, మేధావులు, ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, చిప్పకూర్తి సత్యనారాయణ, ఆవునూరి రాయలింగు, కూనమల్ల రాయనర్సు, మట్ట నర్సయ్య, అగ్గిమల్ల నర్సయ్య, భూపెల్లి మల్లేష్, దాసరి రాంచంద్రం పాల్గొన్నారు.



## ఓ తండ్రి తీర్పు" కు యండమూరి అభినందనలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త, ఇంటర్నేషనల్ బెనెఓలెంట్ రీసెర్చ్ ఫోరం సభ్యులు కథా రచయిత డా. చిటికెన కిరణ్ కుమార్ రచించిన “ఓ తండ్రి తీర్పు “ లఘు చిత్రానికి ఇటీవల ప్రముఖ సినీ కథా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీరేంద్రనాథ్ మాట్లాడుతూ కథ రాసిన రచయిత, దర్శకుడు, నిర్మాత మంచి ఉద్దేశంతో లఘు చిత్రం తీశారని, ఈ చిత్రం అవార్డు అందుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు.లఘు చిత్రాన్ని చిట్టా రాజేశ్వరరావు, చిట్టా అపూర్వలు శ్రీరామదూత ఫిల్మ్ మేకర్స్ పతాకంపై నిర్మించగా,ఐదు ప్రభుత్వ నంది అవార్డుల గ్రహీత గాధం శెట్టి ఉమామహేశ్వరరావు దర్శకత్వం వహిం చారు. ఈ చిత్రం గతంలో ఇంటర్నేషనల్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్, పిన్ టీ. వి ఫిల్మ్ ఫెస్టివల్ రెండు అవార్డులు అందుకున్నది. పలువురు పత్రికా సంపాదకులు,ప్రముఖ రచయితల మెప్పు పొందింది. ఈ సందర్భంగా ఫోన్లో అభినందనలు తెలిపిన సినీ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ కు కథా రచయిత డా.చిటికెన కిరణ్ కుమార్ దన్యవాదములు తెలిపారు.

## కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇంద్రాల హరీష్

**కోరుట్ల/కోరుట్ల రూరల్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా జోగన్ పల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల హరీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను పోటీలో ఉంచిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు. నాకు ఓటు వేసి గెలిపించిన కోరుట్ల మండలంలోని యువతకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కోరుట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## మదర్ థెరిస్సా సేవ రత్న అవార్డు అందుకున్న గాలిపెల్లి కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**

అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ లో ఉండే బ్లేస్డ్ బ్రెయిన్ అనాధాశ్రమంలో మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవా మూర్తులను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది.అందులో భాగంగా కరీంనగర్ కు చెందిన గాలిపెల్లి కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి గాలిపెల్లి కుమార్ గారికి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి , ‘కాస్ అధ్యక్షులు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి,చిత్తా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మదర్ థెరిస్సా సేవా రత్న" అవార్డు,శాలువ, మెడల్ తో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మాకు వచ్చిన ఈ అవార్డు ను నా సభ్యులకు, కు సహకరిస్తున్న దాతలకు అంకితం ఇస్తున్నాము అని తెలియచేశారు.

## S.U పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచిత పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా, NSS ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న ధనపురి సాగర్ తయారుచేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ నోట్స్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, సులభంగా అర్థం చేసుకొని పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించుటకు దోహదం చేస్తుందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి మొదటి సంవత్సరం పరీక్షలు మొదలు అవుతున్నాయి వారి కోసం తను తయారు చేసిన ఈ నోట్స్ ను ఉచితంగా మా హామ్ స్వచ్ఛంద సంస్థ ద్వార అందజేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే దూర ప్రాంత విద్యార్థులు ఈ నోట్స్ ను ఉచితంగా పొందాలంటే 8885549467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి పీడిఫ్ రూపంలో పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ ను కళాశాల కరస్పాండెంట్ వి. ఆగంరావు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏ ఒ. బి.శ్రావణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎండీ. అలీఖాన్, పి.సి. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.